**COMMUNIST PARTY OF INDIA (MARXIST)**

**ANDHRA PRADESH COMMITTEE**

H.No. 27-28-12, CPI(M) State Committee Office
Yamalavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com

**విజయవాడ,**
**తేది : 30 జనవరి, 2019.**

**శ్రీయుత నారా చంద్రబాబు నాయుడు గారికి,**
గౌరవ ముఖ్యమంత్రి,
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం,
అమరావతి.

**ఈ రోజు సిపిఐ(యం) రాష్ట్ర కార్యదర్శి పి.మధు ముఖ్యమంత్రి గారికి వ్రాసిన లేఖను ప్రచురణార్ధం పంపుతున్నాము - జె.ప్రభాకర్**

**విషయం : మచిలీపట్నంలోని ఆంధ్ర జాతీయ విద్యా పరిషత్ ఆస్థులు అన్యాక్రాంతం కాకుండా కాపాడాలని, సంస్థలో జరుగుతున్న అవినీతిపై విచారణ జరిపించాలని, సంస్థను ప్రభుత్వ ఆధీనం చేసుకోవాలని కోరుతూ.....**

భారత జాతీయోద్యమ కాలంలో స్వదేశీ విద్యను ప్రోత్సహించడానికి కోపల్లి హనుమంతరావు, ముట్నూరు కృష్ణారావు, డా॥ భోగరాజు పట్టాభి సీతారామయ్య గార్లు 1910లో ఆంధ్ర జాతీయ కళాశాలను స్థాపించారు. స్వాతంత్ర్యోద్యమ కాలంలో ఎన్నో కష్టనష్టాలకోర్చి విరాళాల రూపంలో వనరులు సమకూర్చి ఈ విద్యా సంస్థను ఏర్పాటు చేశారు. జాతిపిత మహాత్మా గాంధీ, అనిబిసెంట్, బిపిన్ చంద్రపాల్, సర్వేపల్లి రాధాకృష్ణమూర్తి వంటి ప్రముఖుల ప్రశంసలు అందుకుంది.

అంతటి ప్రతిష్ట కలిగిన కాలేజి నేడు అక్రమార్కుల బారిన పడింది. సంస్థ ఆస్థులకు రక్షణ లేకుండా పోయింది. వ్యవస్థాపకుల కుటుంబ సభ్యులెవరికీ వారసత్వ హక్కులుండవని 'మెమొరాండం ఆఫ్ ఆర్టికల్స్'లో పేర్కొన్నారు. 1988లో దేవాదాయ, ధర్మాదాయ శాఖ వారు స్వాధీనం చేసుకున్న సమయంలో కూడా 38 ప్రాపర్టీ రిజిస్టరులో ఇదే విషయాన్ని స్పష్టం చేశారు. పబ్లిక్ ఇన్‌స్టిట్యూషన్స్, ప్రజల విరాళాలతో ఏర్పడిన సంస్థలకు వారసత్వ హక్కులు వర్తించవని 1996లో సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చింది. అయినప్పటికీ నిబంధనలకు విరుద్ధంగా 1999లో దేవాదాయ శాఖ అధికారులు వారసులను గుర్తిస్తూ ఆదేశాలు జారీ చేశారు. ఇది చట్టవిర్ధుం.

ఇది కాక ఇప్పుడు విద్యా సంస్థ నిర్వహణలో అవినీతి జరుగుతున్నట్లుగా వార్తలు కూడా వస్తున్నాయి. 34 ఎకరాల కళాశాల ప్రాంగణం, 257 ఎకరాల వ్యవసాయ భూమి ఉంది. దీని ద్వారా ఏటా రూ.50 లక్షలు, కృష్ణా యూనివర్సిటీ అద్దె రూపంలో రూ.4,87,000/- ఆదాయం వస్తుంది. ఈ డబ్బు కళాశాల అభివృద్ధికి ఖర్చు చేయడం లేదు. తప్పుడు లెక్కలు చూపి అక్రమంగా విద్యార్థుల ఫీజు రీయంబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లు పొందుతున్నారు. కళాశాల నిధులు, ప్రభుత్వం నుండి వస్తున్న గ్రాంట్లు దుర్వినియోగం అవుతున్నాయని, పొరుగు రాష్ట్రాల విద్యార్థులకు డబ్బు తీసుకుని అక్రమంగా సర్టిఫికెట్లు జారీ చేస్తున్నారని కళాశాల సిబ్బందే పలుమార్లు ఫిర్యాదులు చేశారు. వారి నివేదికపై ప్రత్యేక కమిషనర్ విచారణ జరిపి 8 నెలలు గడుస్తున్నా ఎటువంటి చర్యలూ లేవు.

రాష్ట్రానికే తలమానికమైన విద్యా సంస్థలో ఒక్కటైన ఈ నేషనల్ కాలేజిఅవినీతిపరుల చేతిలో అప్రతిష్ట పాలు కాకుండా కాపాడాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానిదే. అందువలన ప్రభుత్వమే ఆంధ్ర జాతీయ విద్యా పరిషత్‌ను, దాని ఆధ్వర్యంలో నడపబడుతున్న విద్యాసంస్థలను స్వాధీనం చేసుకోవాలని కోరుతున్నాను. సంస్థలో జరుగుతున్న అవినీతిపై సమగ్ర విచారణ జరిపి, కారకులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, కళాశాలను అభివృద్ధి చేయడానికి చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

**(పెనుమల్లి మధు)**
రాష్ట్ర కార్యదర్శి